

# ఇంక్రిమెంట్

వి.వి.బి. రామారావు

భాస్కరానికి ఇంటికి రాగానే ఇంట్లో అందరినీ పేరు పేరునా పిలవడం అలవాటు. ఇంటికి వచ్చేసరికి ఆరున్నరయిపోతుంది. బస్సుకోసం అరగంటసేపు నడుం పీక్కొచ్చేవరకూ నుంచోవడం అంత కష్టమనిపించదు. అనిపించినా బస్సు కంటపడేసరికి చిరాకూ, శ్రమా మటుమాయమౌతాయి. దూసుకుపోతున్న బస్సులోకి ఉరకలు వేసే ప్యాసింజర్లను తోసుకుంటూ వెనకవాళ్ళకి ఆశ్చర్యం, అసూయా, ద్వేషమూ, కలిగేలా జొరబడి ఇంటికొచ్చిన భాస్కర్‌కి భార్య రాజ్యం కనపడకపోయేసరికి ఉక్రోషం వచ్చింది.

"ఏమిటి నాన్నా, ఇవన్నీ?" పన్నెండేళ్ళ ప్రసన్న మంచినీళ్ళ గ్లాసుతో వచ్చింది. అమ్మాయి అందించిన నీళ్ళు గటగటా తాగి "అమ్మని పిలవ్వే" అన్నాడు.

"లోపల స్టవ్‌మీద కాఫీ పెట్టా - నే వెళ్తా అది మరిగిపోతుంది."

"సరేలే!"

కాఫీ తాగుతూ ఉంటే లంచ్ టైములోని మిత్రుల సంభాషణ మనసులో మెదిలింది

"నేనైతే ఇలా చెబుతాను, ఇది శరత్తులో వసంతం!"

"ఏమిటోయ్ అది ?"

— ఏవేవో సూక్తులను ప్రవచించటం, ఒకరు చెప్పినదాన్ని ఇంకొకరు ఛిద్రీకపట్టడం రోజూ ఉన్న తతంగమే.

"రెడ్డొచ్చాడు. మొదలాడమన్నాడట! నువ్ ఆ టెలిఫోన్‌కు అతుక్కుపోయావ్... ఇవాళ మనం ఇంక్రిమెంట్లు అందుకున్నాంగా! దాని..."

ఉదయాన్నే భాస్కరు కూడా అదే ఆలోచిస్తూ లేచాడు.

లంచ్ బాక్సు విప్పడంలో నిమగ్నమైన భాస్కర్‌ని ఎవరో అడిగారు.

"ఇంక్రిమెంట్ గురించి నీ ప్రవచనం ఏమిటో ?"

—"చిమ్మచీకటిలో చిరుదీపం... మధ్య తరగతి ఉద్యోగికి ఆశాదీపం !"

"నే చెబుతా! దీన్ని పీరియాడికల్ ఇంక్రిమెంట్ అంటారు. పీరియడ్ అంటే.. సుబ్బయ్య సంవత్సరానికొకసారి ఆశించేదీ... అతని భార్య నెలకోసారి చూసుకుని డీలాపడిపోయేదీ..." జాన్సన్ చమత్కరించాడు. పిల్లల విలువని ఉర్దూ తెలుగులో పొగుడుతూ —పూర్తిగా సెంటిమెంటల్‌గా దింపేశాడు అన్వర్, సుబ్బయ్య ప్రాణమిత్రుడు.

"నిజమే, పిల్లలున్నవాళ్ళకి వాళ్ళ విలువ తెలియదు లేనివాళ్ళను చూసి వాళ్ళ వ్యధను అర్థంచేసుకుని మనం సానుభూతి చూపించాలి" భాస్కర్ అన్నాడు.

—ఇంక్రిమెంట్ గురించి ఎవరికి తోచినట్లు వాళ్ళు చెప్పారు. ఇంటిలో జరిగిన తర్జన భర్జన జ్ఞాపకం వచ్చింది.

ఆ ఊసు రాగానే రాజ్యం అందుకుంది "నెలకు ఇరవై యటు వాయిదా. స్టీలుబిందె కొనాలి. ఎనిమిది నెలలు కట్టాలి. ఈలోగా లాటరీతో వచ్చేస్తే మిగిలిన నెలసరి వాయిదాలు కట్టనక్కర్లా! మీరెలాగూ మిగల్చరు. ఆ ఇంక్రిమెంట్ డబ్బు నాకివ్వండి, సిగరెట్లకు తగలేసే బదులు."

'స్టీలుబిందె ఎందుకమ్మా! మనఇంట్లో ఇత్తడిది ఉన్నాయ్‌గా. నాకు పట్టు పరికిణీ కొందూ. పర్సోలు కొట్లో మా క్లాసమ్మాయి కొనుక్కుంది. ఎంత బావుందో!"

- ప్రసన్న కళ్ళలోకి చూస్తుంటే ఆ చిన్న పాటి కోరిక కూడా తీర్చలేక పోతున్నందుకు కష్టమనిపించింది. కాని ఎలా ? నెలజీతం బియ్యానికి, సామానులకి, నూనెకీ, పాలకీ, ఒకటేమిటి అన్నిటికీ అదే జీతంలో సిగరెట్లకి తగిలేస్తున్నందుకు రాజ్యానికి కోపం కాస్త ఊరటనిచ్చే అలవాటు. అదీ మానేస్తే ... పూర్తిగా తిండి మానేస్తేపోలా ? - అసలు బ్రతుకే మానేస్తే ?!

"ఎంచక్కా ఇన్సూరెన్సు వాళ్ళు వెదుక్కుంటూవచ్చి ఇరవై వేలు ఇచ్చి పోతారు !"

"ఛప్ ! ఏమిటండీ, ఆ మాటలు ఇందు ఇంట్లో. వెధవడబ్బు, ఎంత ఉంటే అంతే తింటాం. మనకంటె తక్కువ తెచ్చుకుంటున్న వాళ్ళు బ్రతకడంలేదూ. మీకు పుణ్యా

## దైవసృష్టి థ్రిల్లర్ పుస్తకాలు



కలలో దేవుడు నేర్పినది బెల్ప్యాంట్లు, శ్లాకులు 80 జాకెట్లు, 110 షర్ట్సు వగైరా 175 కటింగులు 3 వేల బొమ్మలో 365 ప్లాన్లు 400 పేజీలు రు. 40 - ప్రజలు పత్రికా ప్రశంస అందిన 35 రకాలు స్వయంగా కత్తిరించి కుట్టేది 424 పే. 500 బొ.రు. 25 తెలుగు, అడ్వాన్సుగా రు. 5 పంపాలి.

జి. పున్నారావు చౌదరి,

మోపర్రు, తెనాలితాలూకా 522312

నరముల బలహీనత, గుప్త రోగములకు

## ఉత్తమ చికిత్స!



పెండ్లికి ముందు, పెండ్లి తర్వాత సంప్రదించండి.

**Dr. Z.H. ROY** (Govt Rdgd)

**Dr. K. Kesava Rao.** GovtRegd

**ఆసియా క్లినిక్**

ఆర్.టి.సి. క్రాస్‌రోడ్ సంధ్యాటాకీస్ ఎదుట,

హైదరాబాద్ - 500020.

కృష్ణాటాకీస్ వద్ద, కడప - 1.

**PASS PRIVATELY**

**BA., B.Com.**

Two Sittings
For S.S.L.Cs./Matrics passed

**HR. SEC., (M.P.)**

For VIII Std. Passed
Arts- Commerce & Science GR

**M.A., M.Com., M.Sc.,**

(Maths)
Venkateswara & Meerut

**D.Com. (I.M.C.)**

Best Oral/Postal Classes
Prospectus Rs. 3/-

**Kanchi Educational Institute,**

**7, SARDAR PATEL ROAD, ADYAR, MADRAS-600 020.**

# ఇంక్రిమెంట్

వుంటుంది అలాంటి మాటలనకండి మీ సిగరెట్ల జోలికి ఇక ఎప్పుడైనా వస్తే ఒట్టు" రాజ్యానికి గొంతు పూడుకుపోయింది.

"ఈ మాత్రానికే కంట తడిపెట్టుకోవాలా! ఆడదానివనిపించావ్! సాధించినంతసేపూ సాధింపు. తరువాత కంటనీళ్లూ! చూడు రాజ్యం, మన మధ్యతరగతి మనుషులం జీవితంతో, వాస్తవంతో రాజీపడడం నేర్చుకోవాలి."

—"అమ్మా! అమ్మా! నాన్నకి పైసలొస్తే నాకైతే ఏమక్కరలేదుగాని క్వారం బోర్డు...మంచిగాడుకుంట!"

"ఏడిశావ్ వెధవా! వేలెడు లేవు నీకు కారమ్‌బోర్డా? మంచిగాడుకుంటాడంట! బిడ్డ!" జంట నగరాల యాస వనుసరించాడు భాస్కర్.

"పోనీ నువ్ స్కూటర్ కొనుక్కో! మంచిగుంటుంది ఆఫీసు మంచి రాంగానే పబ్లిక్ గార్డెనుకు రంయ్‌మని పోవచ్చు."

బుజ్జిగాడికి కారూ, స్కూటరూ, విమానమూ అన్నీ కావలసినవే! వాడికి వాళ్ల నాన్న సంవత్సరం జీతం ఒక్క స్కూటరు కొనుక్కోడానికి చాలదని తెలియదు.

ఆ తర్జన భర్జన అక్కడికి ముగిసింది.

—భాస్కర్ ఆలోచన చాలా ఏత్తుగా పోతోంది. తన పక్క సీట్లో పని చేసే అయ్యంగార్ తనకంటే ఓ పాతిక తక్కువే తెచ్చుకుంటున్నా నెలకో యాభై వెనకేస్తాడు. మూడే మూడు షర్టులతో మెయింటిన్ అయిపోతాడు. పిల్లల చదువు తప్ప అతనికి మరో విషయం పట్టదు ఏ బిడ్డకయినా ఓ మార్కు ఎవరికంటే అయినా తక్కువ వస్తే తన పరీక్ష పోయినట్టు లబోదిబోమంటాడు.

—వీల్లేదు. ఇక తనూ ఇంటివిషయాలూ, పిల్లల చదువూ పట్టించుకోవాలి.

ఇంక్రిమెంటు డబ్బు నెలనెలా బ్యాంకులో వడేస్తే ఎదుగుతున్న పిల్ల పెళ్లికైనా పనికొస్తుంది. ఎంత మేనరికమైనా ఇంజినీరింగ్ చదివిన వాడికి ఓ అయిదు వేలయినా ఇవ్వకపోతే ఎలా?

"ఇదేమిటి, అమ్మ యింకా రాలేదు?"

"పక్కవాళ్లింటి మంచి వాళ్లతో కలిసి ఎక్కడికైనా..."

## బొద్దింకలకి చిట్కా!

ఈ బొద్దింకలు ఎక్కడ పడితే అక్కడే ముఖ్యంగా కిచెన్, బాత్‌రూమ్, వాష్ బేసిన్ల క్రింద విరివిగావుంటాయి. ఈ క్రింది విధంగా చేసి చూడండి. ఖర్చు తప్పడమే కాకుండా "స్ప్రే" చెయ్యడం వలన వచ్చే చెయ్యి పీకుడు కూడా వుండదు.

ఒక కప్పు శనగపిండిలో రెండు స్పూనుల పంచదార, రెండు స్పూనుల బోరిక్ పౌడరు కలిపి పేస్టు లాగా తయారుచేసి, చిన్న వుండలు చేసి ఆరబెట్టండి. తరువాత బొద్దింకలు ఎక్కువగా తిరిగేచోట అక్కడక్కడ ఈ వుండలువుంచి మర్నాడు వుదయం చూస్తే ఫలితం తప్పక కనబడుతుంది. మరీ చిన్న పిల్లలు వున్నవాళ్లు కాస్త జాగ్రత్త వహించాలి.

— ప్రసాద్.

"అసలెవరింటి కెళ్లింది?" అడగాలనుకున్నా గొంతు తీవ్రమైంది.

"ఏమో తెలియదు... నేవెళ్లి చూస్తా!" ప్రసన్న జారుకుంది.

—ఎక్కడికివెళ్లి ఉంటుంది! నాంపలిలో ఓ తమ్ముడున్నాడు రాజ్యానికి. చుట్టరికాలూ చట్టుబండలూ... నేనేమో సిగరెట్లు మానెయ్యాలి... తను మాత్రం వారానికి రెండు సార్లు తమ్ముడు గాడిద దగ్గరకెళ్ళాలి... అసలు వాళ్లు ఎప్పుడైనా ఇటు వచ్చారా? పాపం! రాజ్యం తెలివి తక్కువ మనిషి

ఎంత నిగ్రహించుకోవాలనుకున్నా కోపం వస్తోంది. వెంటనేలేచి తను తెచ్చిన సామాన్లు బుజ్జిగాడికి కొన్న కీ కారు, లక్ష్మీప్రసన్నకి తెచ్చిన గౌనూ, కాంతికి తెచ్చిన జాంకాల సెట్టు, రాజ్యానికి తెచ్చిన... అన్నీ దాచేసి కాలుకాలిన పిల్లిలా ఇటూ అటూ యిటూ తిరగటం ప్రారంభించాడు.

—తీరా రాజ్యం వచ్చాక ఇవన్నీ ఏందుకు కొన్నారని విసుక్కుంటే!

సిగరెట్టు ముట్టించుకుని ఫైలు తిరగేస్తూ కూచున్నాడు భాస్కర్.

"ఎంతసేపయిందండీ వచ్చి?" రాజ్యం గొంతు విని ఆఫీసుఫైయిల్లోనుంచి వాస్తవంలోకి వచ్చాడు.


లావణ్యా టాల్కం పౌడర్


సంతానము
గర్భాశయ వ్యాధులు
సుఖ ప్రసవము
సెక్స్ ఆంతరంగిక సమస్యలు
మొలలు, చర్మవ్యాధులకు అనుభవ చికిత్స.
పోస్టుద్వారా చికిత్సకలదు.
సరోజ నర్సింగ్ హోమ్
డా. ఎస్. సరోజినీదేవి - డా. వి. మధు
(సెక్స్ స్పెషలిస్ట్స్)

రూపానికి రూపం-గుణానికి గుణం!


ఫిలిప్స్
ఫిలిప్స్ వేలియంట్ 4 బ్యాండ్లు
• ఫుడ్ ఫాయిల్ ప్రింటెడ్ గ్రిల్
• స్లైడ్ కంట్రోల్స్
• క్రోమ్ పుష్ బటను
• సులభంగా కరంటుకు మార్చుకోవచ్చు
రూ. 615

ఆడియోవిజన్, ప్రకాశంరోడ్, విజయవాడ—2. ఫోన్ నెం. 76369

SWATHI




వినూత్న సాంప్రదాయానికి నాంది
స్వాతి
* సర్వోన్నతమైన నాణ్యత
* సర్వోన్నతమైన పటితనం
* సర్వోన్నతమైన సుందర రూపం
దేశంలో 7 సం.లు గ్యారంటీతో లభించే
ఒకే ఒక కుట్టుమిషన్
మీ ఇంటికే అలంకారం.
SWATHI
సుదృఢమైన నిర్మాణానికి ప్రతీక

## ఇంక్రిమెంట్

"చాలా సేపయింది. ఎక్కడికి వెళ్ళావ్?"

"ఉండండి! వచ్చి చెబుతా!"

—ఎంతో ఉత్సాహంతో తను తెచ్చినవన్నీ భార్యకు చూపించాలనుకుని సర్దేసినవన్నీ మళ్ళీ బయటికి తీసి నీళ్ళ గది ముందే మంచున్నాడు.

"రాజ్యం! నీ కోసం తెచ్చాను...ప్లాస్టిక్ కవరు చూపించాడు. ఇవి పిల్లలకోసం ... బుజ్జిగాడికి ఇక కారు సరదా తీరుతుంది. ప్రసన్నకీ, కాంతికీ."

"ఎంతయ్యాయండీ, ఇవన్నీ?"

"ఓస్ ఎంతో కాదులే జన్మానికో శివరాత్రని... రాజ్యం నేను మారిపోయాను రాజ్యం. ఇక రోజుకి రెండే రెండు సిగరెట్లు. మా స్నేహితుడొకడు పార్ట్‌టైమ్ జాబ్ ఇప్పిస్తున్నాడు...నెలకి నూటయాభై ఈరోజే ప్రారంభించాను. ఇంక్రిమెంట్ డబ్బు నీకిచ్చేస్తూ ఉంటాను నాకోసం, నీ కోసం, పిల్లల భవిష్యత్తు కోసం ఈ మాత్రం చెయ్యడం న్యాయమే కదూ! అరె రాజ్యం! ఏం అలా ఉన్నావ్? ఒంట్లో బాగాలేనప్పుడు షికారెందుకు వెళ్ళావ్!"

ఎంత ఆపుకుందామన్నా రాజ్యానికి కళ్ళ వెంట నీళ్ళు రావడం ఆగడంలేదు.

"నా వంట్లో బాగానే ఉందండి. కాని ఏమండీ మీరు నా పుణ్యం కొద్దీ దొరికారు. నే నెంత చేతకాని దాన్నండీ. మీకు తగిన..."

"అదేమిటే రాజ్యం. పుణ్యమంతా నీదేనా, నాదీ ఉంది. ఎంత అదృష్టం చేసుకోకపోతే నీలాంటి భార్య దొరుకుతుంది! మనకి డబ్బు లేకపోవచ్చు కాని మనకున్న తృప్తి, ఆనందం మేడల్లో, కార్లలోనూ ఉండేవాళ్ళకుంటుందా?"

"ఏమండీ!"

—ఆమాట విని ఉలిక్కిపడ్డాడు భాస్కర్. ఆర్తనాదం అంటే అదే! నిస్పృహాలు, నైరాశ్యంతో కాస్త ధైర్యాన్నివ్వమని, చేయూతనివ్వమని వేసే గావుకేక!

రాజ్యం భుజాలమీద చేతులువేసి ఆమె కళ్ళలోకి చూస్తూ ఆమెను ఓదార్చాలను కున్నాడు. తమ్ముడిభార్యఏమైనా అనేసిందా?

'రాజ్యం! ఏమైంది... నాతో చెప్పడానికేం?"

"పిల్లలేరండీ?"

"వివరితోపాటు వాళ్ళు ఆటలకిపోయారు.

ధర్మపథం

# తుదికోరిక

— బులుసు వెంకటరమణయ్య

తీరని వ్యాధివల్ల అవసానదశ ప్రాప్తించి, జీవం దేహం నుండి తరలిపోయే సమయంలో బంధు మిత్రులు ఆ వ్యక్తి చుట్టూ చేరి పరితాపాన్ని వెల్లడించడం, కొందరు రోదనం చెయ్యడం పరిపాటి దానివల్ల మరణించే వ్యక్తి మనస్సు మరీ కలతపడి పోతుంది. జీవోత్క్రమణం ప్రశాంతం జరగదు వ్యక్తి మరణించేటప్పుడు మనస్సు ప్రశాంతంగా వుండాలి. మనస్సులో తీరని కోరికలేవీ ఉండకూడదు కోరికలన్నీ తీరి మనస్సుకు సంతృప్తి ఏర్పడాలి దానికోసమే ఆప్తబంధు మిత్రులు ప్రయత్నించాలి పరితాపం వల్ల ప్రయోజనం వుండదు ఏదో విధంగా తృప్తిని కలిగించాలి

నియమ నిష్ఠలు కలిగి, ఎవ్వరినీ యాచించక తన కష్టార్జితంలో కాలం గడుపుతున్న ఒక బీద వేదపండితుడికి తానున్న పట్టణంలోనే జమిందారుగారి వద్దనుంచి వార్త వచ్చింది. తమకువున్న చిక్కులేవో తీరడానికి ఉదయ సాయంకాలాలలో మంత్రజపం చేయవలెననీ, దానికి తగిన ప్రతిఫలం యివ్వబడుతుందనీ ఆర్థికంగా శ్రమ పడుతున్న ఆ పండితుడికి యీ మాట పెన్నిధిగా తోచింది ఎన్నాళ్ళు జపం చేయాలనికాని, ఎంత ముడుతుందనిగాని ఆయన ప్రశ్నించలేదు. ఆ వార్త తెచ్చిన వ్యక్తి జమిందారుగారికి కుడిభుజం వంటివాడు అడిగితే రసాభాసగా ఉంటుందనీ అడగకుండా వుంటేనే ఉదారంగా ఇస్తారనీ ఆయన తలంపు కొన్ని నెలలు గడిచాయి జపం జరుగుతూనే వుంది. రెండునెలలయ్యాక ఆ వ్యక్తిని కలుసుకుని అడిగితే "ఇదుగో! కొద్ది రోజుల్లోనే వస్తుంది నేనే స్వయంగా తీసుకొని వస్తాను" అన్నాడేగాని, ఆ మాట ప్రకారం జరగలేదు

ఆరు నెలలు గడిచాయి. డబ్బుఅందలేదు. నిరుత్సాహం, నిస్పృహ కలిగాయి. డబ్బు వస్తుందనే ఆశతో చేసిన అప్పులు నిలిచి పోయాయి. వీటి కారణంగా అనారోగ్యం కలిగి అవసానదశ వచ్చింది. ఇంత అయినా జమిందారుగారు డబ్బు పంపగలరనే ఆశలు వస్తూ, ఆయన ఆశను నిలిపాయి. డబ్బు రాలేదనే బాధ ఆయనను ఎక్కువ పీడించింది. "డబ్బు వచ్చిందా? వచ్చిందా?" అనే మాటలే అతని చెరుపు, మరుపు స్థితిలో కూడా నోటి నుండి వచ్చాయి ఇది గమనించి ఆప్తులలో ఒకరు ఒక రూపాయి ఆయన చేతిలో పెట్టి 'జమిందారుగారు మేనేజరు ద్వారా అయిదు వందల పదహార్లు పంపుతున్నారు. ముందుగా ఒక నౌకరు ద్వారా యీ రూపాయి మీ నమ్మికకోసం పంపారు" అన్నాడు ఆయన 'అమ్మయ్య! ఇన్నాళ్ళకు వారికి అనుగ్రహం కలిగింది నా మనస్సుకు ఎంతో తృప్తి కలిగింది. ఇక నాకే విచారమూ లేదు" అని మెల్ల మెల్లగా అన్నాడు

మరి కొన్ని క్షణాలకే ఆయన ప్రాణ వాయువులు శరీరం నుండి నిష్క్రమించాయి.

ఆయన హితుడు ఆ రూపాయి ఆ పండితుని చేతిలో పెట్టకపోతే- ఆ మనో వ్యథతోనే ఆయన మరణించి ఉండేవాడు ●

# ఇంక్రిమెంట్

ఎప్పుడూ కలిసి వుండాల్సింది మన మిద్దరమే. నాకు నువ్వు, నీకు నేను...చెప్పు రాజ్యం"

"పిల్లలు... ఏమండీ... నేను ఎందుకూ కొరగాని దాన్నండీ! ఉద్యోగం చెయ్యలేక పోయాను. కనీసం ఇల్లు... పిల్లలు..."

"అదేమిటి రాజ్యం! మన ఇంటికేం తక్కువ, పిల్లలకేం కొదవ! ఏమైంది ఏమైంది రాజ్యం... వణికిపోతున్నావ్! ఇలా కూచో..."

మరి ప్రశ్నలు వెయ్యలేదు భాస్కర్.

కాస్సేపటికి ధైర్యం చిక్కబట్టుకుని మెల్లగావివరించిందిరాజ్యం."నాసే హితురాలు లత ఉంది కదండీ అక్కడికి వెళ్ళివచ్చాను వారం రోజుల నుంచీ అనుమానంగానే ఉందనుకోండి. తనిఖీచేసి చెప్పింది. 'రెండో నెల వచ్చిందట. లేత నెలలే కదా, 'ఇక పిల్లల్ని పోషించలేం...ఎబార్షన్ చేయించుకుంటానని' అన్నాను" "ఛీ,ఛీ! ఎంతమాటన్నావ్ రాజ్యం'

"అదికాదండీ! వాళ్ళనర్సింగ్ హోంలో..."

"మీ ఫ్రెండుకు నర్సింగ్ హోం ఉందికదా అని నువ్ కడుపు..."

"పూర్తిగా వినండీ... మీరు ఇలా బంగారు పెట్టేస్తారనే మీరంటే భయం... నేనన్న మాటకి నన్ను భడాభడా తిట్టింది: 'ఆ తెలివి ముందే ఉంటే బుజ్జిగాడితోటే ఆపరేషన్ చేయించుకోవాలని తెలీదా' అంది... నేను.. తల తిరిగిపోయింది. లత నన్ను ఓదార్చి ధైర్యం చెప్పింది. తనే స్వయంగా పురుడు పోసి తరవాత ఆపరేషన్ చెస్తానంది ఏమండీ మీరు అదోలా వున్నారు మీకూ ఇష్టం లేకపోతే దానికే ముంది.మరోకరిదగ్గరికివెళ్ళి"

"ఛ, ఛ! అవేం మాటలు రాజ్యం!"

భాస్కర్‌కి నవ్వొచ్చింది. అతను బిగ్గరగా నవ్వుతుంటే రాజ్యానికి భయం వేసింది. బిత్తరపోయి చూస్తూ నుంచుండిపోయింది.

"ఏం లేదు రాజ్యం! నాకు తలచుకుంటూ ఉంటే నవ్వు వస్తోంది. ఇంక్రిమెంట్ వచ్చిందని, ఆడబ్బు సద్వినియోగంచెయ్యాలనీ రకరకాలుగా ఆలోచించాం. బుజ్జిగాడికి స్కూటర్, నీకు స్టీలు బిందె, దానికేమో పట్టుపరికిణీ, వాడికి కారమ్ బోర్డు. నేనేమో సిగరెట్లు కూడా మానేసి, పార్ట్ టైమ్ ఉద్యోగం చేసి నెలనెలా డిపాజిట్ చేద్దామనుకున్నాను. కాని నువ్వేమో... పోన్లే కావాలనుకున్నా పిల్లలు కలగని వాళ్ళకంటె మనం అదృష్టవంతులం! ఇంతకీ మనకే పదిమంది పిల్లలున్నారు కనక! నువ్వేమీ దిగులు పడకు. భగవదేచ్ఛ!... అందుకేనన్న మాట. ఈమధ్య ఏదో చాలా దీర్ఘాలోచన లో కనపడుతోంది పిచ్చిదానా, నేను మనిషిని. పురుడు పోసుకుని నువ్ ఇంటికి రాగానే నేను..."

"వద్దులెండి! పనిలోపని నాకే చేస్తానంది లత. మీకు కూడా ఎందుకులెండి తిప్పలు!?"

"ఏదీ నోరు తెరువ్!... ఆఁ..." స్వీటు తినిపించాడు భాస్కర్.

"ఇదేం స్వీటుతినాల్సినంత శుభవార్తా?" రాజ్యం స్వీటు చప్పరిస్తూనే అంది. ●